అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 05 ఏప్రిల్ 2023 పేజీలు : 04

అభివృద్ధి సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ విధానం

- వైసీపీ పాలనలో రూ.600 కోట్లతో నగర అభివృద్ధి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం పని చేస్తోందని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ పంచాయితీ పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మూడున్నరేళ్ల పాలనలో అర్బన్ నియోజకవర్గ పరిధిలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలన్న సంకల్పంతో రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గత టీడీపీ పాలనలో నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. నాటి పాలకులు గ్రూపులుగా డివైడై కేవలం డివైడర్లకే నగర అభివృద్ధిని పరిమితం చేశారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అయితే ప్రజలకు మేలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం మరోమారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, సర్పంచు ఉదయ్, ఉపసర్పంచు సుమిత్ర, వైసీపీ నేత జయరామ్‌నాయుడు, ఎంపిటిసి ఆశాజ్యోతి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, కార్పోరేటర్లు సంపంగిరామాంజినేయులు, అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ పోతులయ్య, వైసీపీ నేతలు నగేష్, బోయ చంద్రశేఖర్, నాని, సుధాకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, గోవిందు, ఆదినారాయణ, గంగాధర్, శ్రీరాములు, ఉషా తదితరులు పాల్గొన్నారు.

మహిళ అభ్యున్నతే మన ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం- ఎమ్మెల్యే

మహిళలకు చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి

తలుపుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మహిళా అభ్యున్నతి మన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల అగ్రికల్చర్ కార్యాలయం ఎదురుగా మంగళవారం మూడో విడత వైయస్సార్ ఆసరా సంభరాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి వైయస్సార్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.సంక్షేమ పథకాల అమలలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళల స్వయం సంఘాల ద్వారా ఆర్థిక ప్రగతి సాదించాలని సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నిలువునా నట్టేట ముంచారన్నారు, అక్కచెల్లమ్మల్లకు,రైతులకు రుణాలు మాఫీచేయకుండా దారుణంగా మోసం చేశారన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. తలుపుల మండలంలో 7180మంది అక్క,చెల్లెమ్మలకు 5.78కోట్ల రుపాయలను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.గతంలో ఎన్నడూ లేని విదంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చరిత్ర మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు.

ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.తెలుగు దేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు.జగన్‌మోహన్‌రెడ్డిని కించపరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.మహిళలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపఠానికి పాలాభిషేకం చేసి జై జగనన్న నినాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రఫినాయక్,తలుపుల సర్పంచ్ శ్రీలత,ఉప సర్పంచ్ డి,కె.బాబు,మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్,సర్పంచులు శ్రీరామిరెడ్డి,షక్షావలి,కుర్లి శివారెడ్డి,పెద్దినాయుడు. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండ పోరంబోకుపై వాలిన వైసీపీ గద్ద

ఈశ్వర ఆలయం సమీపంలోని కొండ

- రెండు ఎకరాల భూమి కబ్జా.. ఆపై కంచె
- రెవెన్యూకు డబ్బు మేతతోనే దుస్సాహసం..
- టచ్‌లో ముఖ్యనేత ఉన్నాడు.. కాదేది కబ్జాకు అనర్హం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని దేవగిరి శివాలయం వద్ద గల కొండ పొరంబోకు భూమిపై వైసీపీ మహిళాప్రజా ప్రతినిధి భర్త కన్ను పడింది. ఇంకేముందు 20 ఏళ్ల నుంచి సాగులో ఉన్న రైతులకు రెవెన్యూ శాఖతో ములాఖత్ అయి కట్టడి చేయించారు. రెండు ఎకరాల కొండ పొరంబోకు భూమి అలవోకగా కబ్జా చేసి ఆగమేఘాలపై కంచె నిర్మించారు. రెవెన్యూకు డబ్బులు మేతతోనే దుస్సాహసానికి ఒడిగట్టి టచ్‌లో ముఖ్య నియోజకవర్గ నేత అండతో రెచ్చి పోతున్నాడని, బాధిత రైతులు ఆవేదన చెందుతున్నారు. కొండ పొరంబోకు భూమి సాగు చేసుకుని కాదేది కబ్జాకు అనర్హమని వైసీపీ పల్లె నాయకులు ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. అలాంటి వారి తీరు వల్లే పార్టీప్రభుత్వం నాయకుల క్యాడర్‌లో డర్ మొదలై పరువు బజారుకెళ్తోందని, సొంత పార్టీలోని వారు తెలియ జేస్తుండటం విశేషం. రెవెన్యూ అధికారుల వైనం అబాసు పాలు అవుతోందని, సర్వే నెంబర్ 134 లో రెండు ఎకరాల కొండ పొరంబోకు, సారవంతమైన భూమిలో దానిమ్మ చెట్లు నాటించేందుకు రెవెన్యూలో అధికారులు దగ్గరుండటం సిగ్గుమాలిన పని అని చుట్టుపక్కల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొండ పరంబోకును కబ్జా చేసుకున్న దృశ్యం

అధికారంలో ఉన్న వైసీపీ నాయకునిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో టీడీపీ నాయకులు కొండ కబ్జా చేసుకుంటున్నారని విమర్శలు చేసిన నాయకుడే జాయింట్ కలెక్టర్‌కు, ఆర్డిఓకు, తహశీల్దారుకు గతంలోన్నలాన్ని పరిశృలించారు. అలాంటి నాయకుడు నేడు వాటిని తొ లగించి కొండపొరంబోకును కబ్జా చేసుకుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నారు. గ్రామంలో పశువుల మేతకు వెళ్లడానికి స్థలం లేకుంటే ఎలా జీవించాలని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కబ్జా అయిన భూమిని పశువుల మేతకు వదలాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సహాయకులు అవసరం లేకుండా 10వ తరగతి పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

అంధ విద్యార్థులు పరీక్షలను సహాయకుల సాయంతో పరీక్షలు రాసేవారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలను పరీక్షలలో సహాయకులు రాసేవారు. ఈ విధంగా అంధ విద్యార్థులు ఇంత వరకు పరీక్షలకు హాజరయ్యేవారు. కానీ, మొట్టమొదటి సారిగా సహాయకులు అవసరం లేకుండా సొంతంగా పరీక్షలు రాసేందుకు అంధ విద్యార్థులకు అవకాశం లభించింది. నూతనంగా ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ప్రవేశ పెట్టారు. ఆర్డిటి అంధుల పాఠశాలలోని ఆరుగురు విద్యార్థినులు దివ్యశ్రీ, ఎం.శ్రీధాత్రి, పి.చైత్రిక, యు.నాగరత్నమ్మ, ఇ.సౌమ్య, సి.పావని సొంతంగా పదో తరగతి పరీక్షలు రాశారు. సోమవారం ప్రారంభమైన ఈ 10వ తరగతి పరీక్షలను, ల్యాప్‌ట్యాప్ వినియోగించి రాశారు. ల్యాప్‌ట్యాప్‌లో ఉన్న ప్రశ్న పత్రాన్ని హెడ్ ఫోన్ ద్వారా విని, సమాధానాలను ల్యాప్‌టాప్‌లోనే టైప్ చేశారు. సాంకేతిక సమస్యలకు ఆరణంగా ప్రశ్నలు వినిపించకపోతే సహాయంగా రీడర్లను సైతం ప్రభుత్వం సిద్ధం చేసింది. అంధుల కోసం ప్రత్యేకంగా ఎన్‌వీడిఏ సాఫ్ట్‌ఏవర్ రూపొందించి, వినియోగిస్తున్నారు. కేరళకు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణుడు రామ్ కమల్ వీరికి సాంకేతిక సలహాలు అందిసు న్నారు. సోమవారం తెలుగు పరీక్ష రాయగా, ఆంగ్లం, గణితం, సాంఘీక శాస్త్రం, పరి సరాల విజ్ఞాన పరీక్షలను రాయనున్నారు. పలు కారణాలతో హిందీ పరీక్షను వీరికి మినామించారు. ల్యాప్‌ట్యాప్‌పై పరీక్షలు రాసేందుకు వీరు మూడు నెలలుగా సాధన చేశారు. ల్యాప్ ట్యాప్‌లో టైప్ చేసిన సమాధానాలను, పరీక్షలు ముగియగానే ప్రింట్ తీసి ఓఎంఆర్ షీట్‌కు జత చేశారు.

ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా

రాబోయే రోజుల్లో చూపిస్తాం..

బహిరంగ సభలో మాట్లాడుతున్న యువతనేత నారాలోకేష్, చిత్రంలో కాలవ శ్రీనివాసులు, ప్రభాకర్ చౌదరి తదితరులు

- రాష్ట్రంలో గంజాయి పంటకుతప్ప ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు
- రైతులను ఆదుకోకపోగా.. ఇప్పుడు వ్యవసాయ బోర్లకు మీటర్లు పెడతామంటున్నారు..
- అనంత బహిరంగ సభలో నారా లోకేష్

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

మేము యువగళం పాదయాత్ర ప్రారంభించకముందు జగన్‌మోహన్‌రెడ్డి పొగరు పీక్స్‌లో ఉంది. పోటుగాడిలా యాత్రను అడ్డుకోవడానికి వచ్చారు. నేను అప్పుడే చెప్పా.. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని అయినా వినలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కొట్టిన దెబ్బకు వైఎస్ జగన్ అహంకారం తగ్గిందని, అయ్యా మీ సీట్లు మీకే అని.. నన్ను ఒంటరి చేసి పోకండని ఎమ్మెల్యేలను బ్రతిమిలాడుతున్నారు. ఇది ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా రాబోయే రోజుల్లో చూపిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురం నగరంలోని విజయనగర్ లా కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో టీడీపీ నేతలు కాలవ శ్రీనివాసులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, అమర్‌నాథ్‌రెడ్డి, ఎంఎల్‌సిలు దీపక్‌రెడ్డి, బిటి నాయుడు, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్ వేరు.. ఎన్నికల జగన్ వేరన్నారు. జగన్ స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులపాలు గురి చేస్తున్నారన్నారు. టిడిపి హయాంలో అమల్లో ఉన్న నూరు సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసి సీఎం వైఎస్ జగన్ గిన్నిస్ బుక్కులోకి ఎక్కారన్నారు. అన్ని రంగాల్లో సీఎం జగన్ ఫెయిల్ అయ్యారని, అప్పులు, గంజాయిసాగు, పెట్రోల్ డీజిల్‌ధరలు పెంచడంలో నెంబర్ వన్ అయ్యాడని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో రైతులు పండించిన పంటలకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు కానీ గంజాయి పంటకు మాత్రం గిట్టుబాటు ధర ఇస్తున్నారన్నారు. రాయలసీమ రైతులకు టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం మిగిలిన వారికి 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ సీఎం అయిన తర్వాత దానికి కూడా ఎగనామం పెట్టారని విమర్శించారు. హంద్రీనీవా గాలేరు నగరి తదితర ప్రాజెక్టులకు రాయలసీమలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11వేల కోట్లు ఖర్చు చేస్తే సీఎం జగన్ నాలుగేళ్లలో ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమేనని ఆయన విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గేట్లు మరమ్మత్తు కూడా మర్చి పోయారని, దీంతో ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారని ఆయన విమర్శించారు. రైతులను ఆదుకోకపోగా ఇప్పుడు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు పెడతానని ప్రభుత్వం చెబుతోంది. రాయలసీమలో వెయ్యి అడుగుల వరకు బోర్లు వేస్తే.. నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. మరి కరెంటు బిల్లు ఎంత వస్తుందో మీరే ఆలోచించండి. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగిస్తే.. రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అవుతాయని ఆయన విమర్శించారు.

యువత ఆశయలను గాలిలో కలిపారు.. : రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువతి, యువకుల ఆశలను గాల్లో కలిపివేశాడని, టిడిపి యువనేత నారా లోకేస్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండరే ఇవ్వలేదు. గ్రూప్-2లేదు, డిఎస్సీ లేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగ నియామకాలు లేవు, ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసి స్టడీ సర్కిల్స్ మూసివేశాడని, ఆయన విమర్శించారు. జీఓ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుకున్న వారికి ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకాన్ని రద్దు చేశాడని, ఆయన విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతియేటా నోటిఫికేషన్ ఇస్తామని బిసి స్టడీ సర్కిల్స్‌ను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అవినీతి ఎక్కువగా ఉందని అనంతపురం నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సాధిస్తానని ఎమ్మెల్యే చెప్పారని, అది అమలు కాలేదని విమర్శించారు. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు అర్బన్ లింక్ రోడ్డును టీడీపీ హాయంలోనే మంజూరు చేయించామని అప్పట్లో కేంద్ర మంత్రి గడ్కారిని ఒప్పించి రోడ్డును శాంక్షన్ చేయించామన్నారు. అర్బన్ లింక్ రోడ్డు నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే తన జోబు నింపుకోవడం కోసం ఎంచుకున్నాడని, రోడ్డు విస్తరణలో తమకు అనుకూలంగా ఉండేవారి ఇళ్లు, షాపులు పోకుండా రోడ్డును వంకర్లు తిప్పారని, ఆయన విమర్శించారు. టీడీపీ హయాంలోనే అనంతపురం నగరం అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని, సిటీని క్లీన్ అండ్‌గ్రీన్ సిటీగా మారుస్తామని, నగరం చుట్టూ రింగురోడ్డు ఏర్పాటు చేస్తామని నారా లోకేష్ వెల్లడించారు.

పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన పాదయాత్ర : ప్రభాకర్ చౌదరి

యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనంతపురంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, మండుటెండను సైతం లెక్క చేయకుండా నారా లోకేష్ చేస్తున్న కఠోర దీక్ష తప్పకుండా ఫలిస్తుందని టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఇళ్లు కట్టుకునేందుకు ఇసుక కూడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. జగన్‌రెడ్డి పాలనను అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ చేయిచేయి కలిపి తెలుగు దేశ ంపార్టీకి రాన్ను ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం కార్పోరేషన్‌లో వైసీపీ కార్పోరేటర్లే తమ అవినీతి అక్రమాలను ఎత్తి చూపుతూ కొట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. రోడ్లలో కమీషన్ కొట్టేసేందుకే అనంతపురం ఎమ్మెల్యే రోడ్లను తమకు ఇష్టం వచ్చినట్లు వాడుకుంటున్నారని, ప్రతి ఎన్నికల్లో భూ గర్భ డ్రైనేజీ తెస్తానని హామీ ఇస్తున్నాడే కానీ చేయడం లేదని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో అనంతపురం అర్బన్‌లో పసుపు జెండా ఎగుర వేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో అనంతపురం మాజీ మేయర్ స్వరూప, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, టీడీపీ నాయకులు సరిపూటి రమణ, దేవళ్ల మురళీ, విజయశ్రీరెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌చౌదరితో కలిసి సభకు హాజరైన జనంతో సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

ఆర్‌డిటి కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్

-ఆర్డిటి సేవలని అభినందించిన నారా లోకేష్

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాఘంగా అనంతపురం శివారులోని ఆర్‌డిటి కార్యాలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నారా లోకేష్ నివాలులు అర్పించారు. అలాగే విన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్‌కి నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్డిటి కార్యాలయంలోకి లోకేష్‌ని ఆహ్వానించిన విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మాంచు ఫెర్రర్, ఆయన సతీమణి విశాల ఫెర్రర్. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డిటి అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. 1969 లో ఎన్నో అనుమానాలు ఎదురైనా పేదలకు సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని చెప్పారు. ఆర్డిటి రాయలసీమ వ్యాప్తంగా 3 వేల గ్రామాల్లో సేవలు అందిస్తుంది. ఆసుపత్రులు నిర్మాణం, ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో త్రాగునీటి సదుపాయం ఇలా ఆర్డిటి అనేక సేవలు అందిస్తుంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సహాయం పొందని కుటుంబం అంటూ ఉండదు అని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డిటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పని చేస్తాం నారా లోకేష్ చెప్పారు. గ్రామస్తులకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కల్పన కోసం ఆర్డిటి సేవలు వినియోగించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి అని చెప్పారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అనేక అవకాశాలు ఉన్నాయి అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రత్యే కార్యక్రమంరూపొందిస్తాం. ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధి కోసం ఆర్డిటితో కలిసి పని చేయాలి అనుకుంటున్నాం అని నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాలసునీత, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తదితరులు ఉన్నారు.

02ATP27_02ATP27.qxd 04-04-2023 PM 11:14 Page 1

ఆసరా పథకం మహిళలకు మరింత అండ

- ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ ఆసరా పథకం మహిళలకు మరింత అండగా వుంటుందని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. మంగళవారం ఎంజిఎం క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 1699 సంఘాల్లోని 16,925 మంది మహిళలకు 13 కోట్ల 68 లక్షల 37 వేల 110 రూపాయల మెగా చెక్కును ఎంఎల్‌సి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిలో వైఎస్ఆర్ ఆసరా పథకం మహిళల ఆర్థికాభివృద్ధిని చేకూర్చనుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా జగన్ సారథ్యంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పారదర్శకంగా పథకాలు అమలు చేస్తూ జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌వైస్‌పర్సన్ ఇంద్రజ, వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ గౌరవాధ్యక్షునిగా నవీన్



ఆలయ నూతన కమిటీ

హిందూపురం టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని విద్యానగర్‌లో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ గౌరవాధ్యక్షునిగా భగీరథ నవీన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలియచేశారు. అనంతరం కమిటీ సభ్యులు నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రాతినంది విగ్రహం చోరీ

చోరీకి గురైన నంది విగ్రహం

హిందూపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున చంద్రమౌళీశ్వరస్వామి విగ్రహానికి ఎదురుగా వున్న రాతినంది విగ్రహాన్ని దుండగులు చోరీ చేశారు. ఆలయంలో గత వారం రోజుల నుండి సిసి కెమెరాలు పనిచేయడంలేదు. దీనిపై ఛత్రపతిశివాజీ సేవాట్రస్ట్ ప్రతినిధులు స్పందిస్తూ ఆలయ ఇఒ మరియు వాచ్‌మెన్ నిర్లక్ష్యం వల్లనే చోరీ జరిగిందని



సిఐకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

ఆరోపించారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఛత్రపతిశివాజీ సేవాట్రస్ట్ సభ్యులు రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు.

సచివాలయాలు,ఆర్‌బీకేలు,వెల్‌నెస్ సెంటర్‌లను త్వరితగతిన పూర్తిచేయండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 04 ప్రభాతవార్త, :

సచివాల యాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్లూ డీఈ చంద్రశేకర్ అన్నారు.మండలంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మంగళవారం సచివాల య ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపిడీఓ వెంకట్‌నాయు డు మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని పెట్టిన సమావేశంకు కాట్రాక్టలు రాకపోవడంలో తూతూ మంత్రంగా ప్రభుత్వ భవనాలు పూర్తిచేయాలని ఉద్యోగులకు సూచించారు. మండల కేంద్రంలోనే భవనాలు నిర్మాణం పూరోగతిలేక ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టువున్నా అధికాలు పట్టించుకోకపొడం విడ్డురం దీనికితోడు భవనాల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందకపోవడంతో కాట్రాక్టర్‌లు ముదుకురాకపొగా దీనికితోడు బిల్లులు సకాలంలో ప్రభుత్వం అందించలేదని కాట్రాక్టర్ బహిరంగంగా తమకష్టాలను వెల్లగక్కుతున్నారు ఏదేమైనా ప్రభుత్వ భవనాలు నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి.

మండుతున్న ఎండలు.. ఆందోళనలో ప్రజలు.. బిక్కుబిక్కుమంటున్న చిన్నారులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేసవిలో మండుతున్న ఎండలకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తీవ్రమైన ఎండలకు ప్రజలు గృహాల్లో ఉండలేక ఆరుబయట చెట్ల కిందే కాలక్షేపం చేస్తున్నారు. ఎండ తీవ్రతకు చిన్న పిల్లలు బిక్కుబిక్కు మంటున్నారని గ్రామస్తులు తెలిపారు. వైశాఖ మాసంలో ఉండాల్సిన వేడి చైత్రమాసంలోనే ప్రారంభం కావడంతో రాబోవు రోజుల్లో అకాల వర్షాలు దాపురిస్తాయేమోనని రైతులు సైతం ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. తవ్రమైన ఎండలతో గ్రామల్లో నీటి ఎద్దడి, విద్యుత్ కోతలు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు ఎండలు.. మరోవైపు జాతరలతో.. మరోవైపు తాగునీటి కొరత గ్రామాల్లోని సమస్యలు వేడుక్కుతున్నాయి. వర్షాలు పడితే కానీ వేడి తగ్గే పరిస్థితి లేదు.

సజావుగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

కొత్తచెరువు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :

ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఇంటర్‌జనరల్, ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్తులకు మార్చి 15వ తేది నుండి ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 04వ తేది ప్రశాంతంగా ముగిసినట్లు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) సి.సురేష్ బాబు ఓ ప్రకనటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పరీక్షల్లో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరీక్షలను పూర్తి చేసి ఇంటర్ విద్య ఉద్యోగులు, కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పరీక్షలు సజావుగా జరగడానికి సహకరించిని పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, రవాణ, విద్యాశాఖ, పౌరసంబంధాలన శాఖ అధికారులకు మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆర్‌టిసిలో 13 మంది సెక్యూరిటీ సిబ్బందికి అవార్డులు అందజేత

సెక్యూరిటీ సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

ఆర్‌టిసిలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి నగదు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. మంగళవారం జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ కార్యాలయంలో ఆయనతో పాటు విశిష్ట అతిథిగా వి.ఎస్.ఓ కడపజోన్ షేక్ ముజఫర్ రెహమాన్ సెక్యూరిటీ సిబ్బంది 13 మందికి నగదు అవార్డులు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కదిరి లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలలో సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని సమర్థవంతంగా, విజయవంతంగా తమకు అప్పగించిన విధులు నిర్వహించారన్నారు. జిల్లా సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నో పార్కింగ్ జోన్‌లో పార్కింగ్ చేసిన వారిపైన, స్మోకింగ్ చేసే వారిపైన జరిమానాలు విధించి ఒక్కరోజులోనే రూ.80 వేలు ఆర్‌టిసికి ఆదాయం సమకూర్చారని సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది, ఉమ్మడి జిల్లాల సిబ్బంది పాల్గొన్నారు.

సేవా భావం గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఎస్కే చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కుందుర్పి మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికై విద్యార్థులలో విలువలు, సంస్కారం, సామాజిక బాధ్యతను పెపొందించడం కోసం.. మే 1వ తేది నుంచి కుందుర్పి మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో 4వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల కోసం, సంస్కార కేంద్రాల పేరుతో సాయంత్రపు బడులను నిర్వమిస్తుందని, ఈ సంస్కార కేంద్రాలలో 3వేల రూపాయల గౌరవ వేతనంతో ఉపాధ్యాయులుగా పని చేసేందుకు, కుందుర్పి మండలంలోని అన్ని పంచాయితీలలో తమ గ్రామం కోసం పని చేయాలనే తపనవున్న సేవాభావంతో పాటు డిగ్రీ, ఆపై విద్యా ర్హత కలిగిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్కే ఛారిటబుల్ ట్రస్టు నిర్వహకులు టి.రాజు, దిలీప్, శ్రీకాంత్ తెలియజేశ్శారు. వివరాలకు 9701043369, 6304659980 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్‌కార్డులు మంజూరు చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

జర్నలిస్టుల కు వెంటనే నూతన అక్రి డేషన్ కార్డులు మంజూ రు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశా రు. మంగళవా రం ఈ మేరకు ఐజెయు, ఎపిడబ్ల్యూజె, ఎపిడబ్ల్యూఎఫ్ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అయ్యన్నగారి శ్రీనివాసులు మాట్లాడుతూ, 2022 డిసెంబర్‌కు అక్రిడేషన్ల గడువు ముగియడంతో మూడు నెలలు రెన్యువల్ చేశారన్నారు. ప్రస్తుతం మార్చి నెలకు గడువు ముగిసిందని, వెంటనే నూతన అక్రిడేషన్ కార్డులు, బస్‌పాసులు మంజూరు చేయాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన అసంబద్ధ జీవో రద్దు చేయాలన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఇంటి స్థలాల పట్టాల సమస్య పరిస్కరించాలని, జర్నలిస్టులకు హెల్త్ స్కీం వర్తింపజేయాలని కోరారు. అక్రిడేష్ల కమిటీలను నియమించి త్వరగా అక్రిడేషన్లు మంజూరు చేయాలన్నారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

పరీక్షల్లో నిబంధనలు అతిక్రమించిన అధికారులపై చట్టరిత్యా చర్యలుతప్పవు

కొత్తచెరువు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త

10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలలో ఏమైనా అక్రమాలు జరిగితే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ , ఈ సెంటర్ కస్టోడియన్ అధికారులపై చట్టరిత్యా చర్యలు తప్పవని ప్రభుత్వ పరీక్ష సంచాలకులు డి.దేవానంద రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు ఒకసారి పరీక్షా కేంద్రంలోకి వచ్చిన తరువాత పరీక్ష పూర్తయ్యేంతవరకు బయటకు వెళ్ళరాదని, పరీక్ష విధులు లేని ఉపాధ్యాయులు, ప్రైవేటు వ్యక్తులు గానీ పరీక్ష కేంద్రాలలో ఉండకూడదని, పబ్లిక్ ప్రశ్న పత్రాలను వాట్సాప్ గ్రూపుల్లో గానీ, సామాజిక మాధ్యమాల్లో కానీ ప్రచారం చేయరాదని, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షకు హాజరు కాని అబ్యర్థులు ప్రశ్న పత్రాలను మిగిలిన ప్రశ్న పత్రాలను ఉదయం 10 గంటలలోపే అకౌంట్ రాసి సీజ్ చేయాలని, పై నిబంధనలు అతిక్రమించిన అధికారులపై పరీక్షల చట్టం 25/97 ప్రకారం 7 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిపమానకు శిక్షార్హులౌతారని హెచ్చరించారు.

50 నియోజకవర్గాల్లో జనహిత పార్టీ పోటీ

- పార్టీ అధ్యక్షుడు వి.జయరామ్

జనహిత పక్ష పార్టీ ప్రణాళిక విడుదల చేస్తున్న అధ్యక్షుడు వి.జయరామ్

బళ్లారి, ఏప్రిల్04, ప్రభాతవార్త ;

మే 10వ తేదీన జరిగే కర్ణాటక విధానసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనహిత పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు పార్టీ అధ్యక్షుడు వి.జయరామ్ తెలిపారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నికల ప్రణాళిక విడుదల చేసి ఆయన మాట్లాడారు. బళ్లారి నగర క్షేత్రం నుంచి హంపేరు హాలేశ్వరగౌడను బరిలో దిగుతారని, జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలోని ఇతర క్షేత్రాలకు అభ్యర్థుల్ని త్వరలో ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ తదితర జాతీయస్థాయి పార్టీలు జనహితాన్ని మరిచాయని, అందుకే తమ పార్టీ జనహిత యోజనల ద్వారా ఎన్నికలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. పార్టీ బళ్లారి అభ్యర్థి హాలేశ్వరగౌడ మాట్లాడుతూ జాతీయ పార్టీలు అభివృద్ధి...అభివృద్ధి అని అంటున్నాయే తప్పా చేసిందేమిలేదని, ఎక్కడా అభివృద్ధి యోజనలు సక్రమంగా అమలు జరగలేదని ఆరోపించారు. బళ్లారి నగరంలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని, ఒక్కసారి వార్డుల్లోకి వెళ్లి తొంగిచూస్తే జన సామాన్యులు తాగునీటికి ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తుందని, అలాగే రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ సమస్య తీవ్రంగా ఉన్నదని, కోట్లాది రూపాయల నిధులు ప్రజాప్రతినిధులైన వారు ఎక్కడ ఖర్చు పెడుతున్నది తెలియకుండా ఉన్నదన్నారు. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉండే వార్డుల్లో మాత్రమే ప్రభుత్వ నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశారని, మిగతా చోట్ల నివసించే ప్రజలకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. ఈ సందర్భంలో పార్టీ పాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విమ్స్ ఆస్పత్రి వైద్యుడిపై దాడి....

- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

బళ్లారి, ఏప్రిల్04, ప్రభాతవార్త ;

విధుల్లో ఉన్న వైద్యాధికారిపై రోగి బంధువు ఒకరు వైద్యుడి మొబైల్ ఫోన్ లాక్కొని చేయి చేసుకున్న ఘటన జరిగింది. దీనిపై జిల్లా ఎస్పీకి విమ్స్ వైద్యులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.... ఈనెల 1వ తేదీన రాత్రి ఒంటి గంట సమయంలో అత్యవసర చికిత్స విభాగంలో డ్యూటీలో ఉన్న వైద్యాధికారి డా.సయ్యద్‌ఆలీపై దాడి జరిగిన ఘటనలపై విమ్స్ సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. పదేపదే వైద్యులు, ఆస్పత్రి సిబ్బందిపై రోగులకు సంబంధించిన వ్యక్తులు దాడులకు పాల్పడడం వైద్యుల్ని గాయపరచడంలాంటి ఘటనలు జరుగుతున్నాయని, వైద్యులకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీకి అందజేసిన వినతి పత్రంలో

జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన విమ్స్ ఆస్పత్రి వైద్యులు. చిత్రంలో డైరెక్టర్ టి.గంగాధరగౌడ ఉన్నారు.

వారు పేర్కొన్నారు. మార్చి 27న విమ్స్ ఎమర్జెన్సీ వార్డుకు ఖాజామున్నీ అనే మహిళ చికిత్సకై చేరారు. అనారోగ్యం కారణంగా ఆమెను ఎమర్జెన్సీ వార్డులో చేర్చి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రోగి ఆస్పత్రిలో చేరిన సందర్భంలో ఆక్సిజన్ ద్వారా చికిత్స తీసుకునేందుకు అంగీకరించలేదు. అయినా డ్యూటీలో ఉన్న వైద్యుడు హౌస్‌సర్జన్‌ల సాయంతో రోగికి చికిత్స అందించారు. అయినా రోగి చికిత్సకు స్పందించకపోవడంతో గుండెపోటుకు గురై ఈనెల 1న రాత్రి 12;50 గంటలకు మృతిచెందినట్లు జిల్లా ఎస్పీకి అందజేసిన ఫిర్యాదులో వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఆక్రోశం చెందిన రోగి తరపు వ్యక్తులు ఆగ్రహంతో వైద్యుడు డా.సయ్యద్‌ఆలీపై దాడికి పాల్పడినట్లు, దీనిని తాము ఖండిస్తున్నామని విమ్స్ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని, తక్షణమే తగు పోలీస్ భద్రత వ్యవస్థను కల్పించాలని వారు ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

వైద్యుడి చేతిలో మొబైల్‌ను లాక్కొని దాడికి పాల్పడడం అనాగరిక చర్య అని, ఇటువంటివి విమ్స్ ఆస్పత్రిలో పునరావృత్తంకాకుండా తగిన రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

ప్రచారంలో దూసుకుపోతున్న లక్ష్మిఅరుణ

మండుటెండల్లోనూ ప్రచారం చేస్తున్న గాలి లక్ష్మిఅరుణ

బళ్లారి, ఏప్రిల్04, ప్రభాతవార్త ;

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల నుంచి బళ్లారి సిటీ అభ్యర్థుల పేర్లు ప్రకటించకపోగా సదరు పార్టీ శ్రేణుల్లో సందిగ్ధత నెలకొంది. మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి పెట్టిన కేఆర్‌పీ పార్టీ నుంచి ఆయన భార్య గాలి లక్ష్మిఅరుణ బళ్లారి అభ్యర్థిగా ముందే ప్రకటించడంతో ఇప్పటికే ప్రచారంలో అందరికన్నా ముందంజలో ఉండడం విశేషం. నగరంలో సుడిగాలిలా పర్యటిస్తూ వివిధ వార్డుల్లో ఓటర్లను కలుసుకుని తమ పార్టీ ప్రణాళిక కరపత్రాలు అందజేసి తన గెలుపుకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేస్తూ దూసుకెళ్తుండడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకట్టుకోవడంలో లక్ష్మిఅరుణ తనదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి మండుటెండను సైతం లెక్కజేయకుండా జనతానగర్ కాలనీ, విశాల్‌నగర్, దర్గా కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను తమ పార్టీ చిహ్నం ఫుడ్‌బాల్‌ను చూపించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఇన్ని సంవత్సరాలు ఓటు వేశారు కదా, ఇప్పుడు తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తామని ఓటర్లతో చెబుతూ ఆకట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు కూడా ఆమెతో మాట కలిపి మద్దతునిస్తామని చెబుతుండడం కనిపించింది. ఈ సందర్భంలో పార్టీ జిల్లా మహిళాశక్తి విభాగం అధ్యక్షులు హంపీరమణ, నాయకులు అసుండిసూరి, ప్రకాష్, నాగరాజ్, చందు, ఎస్టీశాఖ అధ్యక్షుడు ఉమారాజ్, జనతానగర్ స్థానిక నాయకులు, కళ్యాణరాజ్య ప్రగతిపార్టీ (కేఆర్‌పీపీ) కార్యకర్తలు పాల్గొన్నారు.

వంటి పూట బడులు

అమరాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు వంటి పూట బడులు ఉదయం 7. 45 నుంచి మధ్యాహ్నం 12 నిమిషాల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. ఎస్ఎస్ఈ పరీక్ష కేంద్రాలకు ఎంపికైన పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంటల నుంచి 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలకు హాజరైన పిల్లలకు తాగునీరు, మజ్జిగ అందించుటకు స్థానికుల సహకారం తీసుకోవాలని ప్రతి విద్యార్థి వాటర్ బాటిల్లలో నీళ్లు తెచ్చుకునే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయడం తోపాటు బడి వేళల్లో పిల్లలు ఆరబయట ఎండల్లో తిరుగకుండా జాగ్రత్తలు తీసుకుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేసవి బడులను నిర్వహించాలని ఆయన కోరారు.

ప్రతి జిల్లా కేంద్రంలో ఫుడ్ టెస్టింగ్‌ల్యాబ్ ఏర్పాటు చేయండి

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త : ఆహార పదార్థాలలో ఏదైనా పొరపాట్లు జరిగితే ఫుడ్ పాయిజన్ అయితే వాటిని హైదరాబాద్‌కు పంపి ఫలితాల కోసం ఎదురూ చూడాల్సి వస్తోందని, అలాంటి జాప్యం లేకుండా ప్రతి జిల్లా కేంద్రంలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, తద్వారా త్వరితగతిన చికిత్స అందించేందుకు వీలుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాప్ రెడ్డికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య కో ఛైర్మన్ గడుగు సురేష్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన పుట్టపర్తి సందర్శించిన సందర్భంగా కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తుండడం హర్షించ దగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో పటిష్టమైన ప్రజా ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర వ్యాప్తగా ఉన్న వినియోగదారుల సంఘాల నుండి విజిలెన్స్ మరియు కన్స్యూమర్ ప్రాజెక్షన్ కౌన్సిల్‌సభ్యులను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజా పంపిణీ వ్యవస్థపక్కదారి పట్టకుండా ఈ కమిటీలు దోహదపడతాయన్నారు. గ్రామాలలో డీలర్లు తక్కువ తూకాలతో వినియోగదారులను మోసగిస్తున్నారని, తూనికలు కొలతల అధికారులచే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు తగిన సిబ్బంది కేటాయించాలన్నారు. మధ్యాహ్న భోజనం, అంగ్‌వాడీలలో పిల్లలకు అందజేస్తున్నటువంటి ఆహార పదార్థాలలో ఫుడ్ పాయిజన్ అయితే హైదరాబాద్‌కు పంపి పరీక్షలు చేయించాల్సి వస్తోందని, కావున ప్రతి జిల్లా కేంద్రంలోను ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలనికోరారు. అలాగే పుట్టగొడుగుల్లా దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వెలిశాయని,నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వీటిని నడుపుతున్నారని, వీటిఇ నియంత్రించడానికి నిత్యం పర్యవేక్షించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని తీసుకోవాలని, కల్తీ ఆహారాన్ని పూర్తిగా అన్ని జిల్లాల్లో నిషేధించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోను ఫుడ్ ఇన్స్పెక్టర్లనునియమించి వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. పలు దేశాలలో టేస్టింగ్ సాల్ట్‌ను పూర్తిగా నిషేధించారని, అయితే మన ప్రాంతంలో చిన్న చిన్న వ్యాపార సముదాల నుండి సూపర్ మార్కెట్, షాపింగ్ మాల్‌ల యందు బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. దయచేసి టేస్టింగ్ సాల్ట్‌పూర్తిగా నియంత్రించి దాని వల్ల వచ్చే దుష్ప్రభావాలు, క్యాన్సర్ తదితర జబ్బుల నుండి ప్రజలను, పిల్లలను కాపాడాలని మనవి చేశారు.

కనుమమారెమ్మ జాతరలో పాల్గొన్న తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల



మాజీ ఎమ్మెల్సీ గుండుమలను సన్మానిస్తున్న నరసింహప్ప

మడకశిర ఏప్రిల్ 04 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గౌడనహళ్ళి గ్రామంలో మంగళవా రం జరిగిన కనుమ మారెమ్మ జాతరలో తేదేపా రాష్ట్ర ఉపాధ్య క్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. పూజల అనంతరం గౌడనహళ్ళి మాజీ ఎంపిటీసి నరసింహప్ప తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తేదేపా నాయకులు మల్లికార్జున, కల్లుమర్రి నాగరాజు, లక్ష్మీనారాయణ, రఘునాథ్, సుబ్బారెడ్డి, వైబి.హళ్ళి రవి, తలమర్ల సుబ్బరాయుడు, చందకచర్ల కిష్ట తదితరులు పాల్గొన్నారు.

కూలీల శాతం పెంచకుంటే చర్యలు తప్పవు ఎంపిడీఓ వెంకట్‌నాయుడు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 04 ప్రభాతవార్త, :

కూలీల శాతం పెంచకుంటే చర్యలు తప్పవని ఎంపిడీఓ వెంకట్‌నా యుడు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాల యంలో మంగళవారం నిర ంహించిన ఉపాదిహామి సిబ్బంది సమావేశంలో ఎంపిడీఓ మాట్లాడుతూ మండలంలో కూలీల శాతంలో చాలా వెనుకబడి వున్నామని గ్రామస్థాయిలో కూలీలతో సమావేశాలు నిర్వహించి ఉపాది కల్పనకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.మండలంలో

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

ఉపాదికూలీల శాతం పెంచకుంటే సంభందింత టీఏ,ఎఫ్ఎలపై చట ్టపరమైన చర్యలు తీసుకొంటామని అన్నారు.ప్రతిరోజు కూలీల హాజరును అధికారులు దగ్గరుండి చూడాలని అన్నారు.మండల ఉపాది కూలీల శాతం పెంచేమార్గాలను అన్వేశించి కూలీల శాతం పెంచాలని సూ

2001వ సంవతసర్ర నుంచి 2017వరకు డిగ్రీ, పీజీ విద్యార్థులకు జంబో పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలి - ఎఐఎస్ఎఫ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్.కె.యూని వర్సిటీ రెక్టార్ మల్లికార్జునకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఈ కుళ్లాయి స్వామి జి.చిరంజీవి మాట్లాడుతూ.. 2001 సంవత్సరం నుంచి 2017వ సంవత్సరం వరకు డిగ్రీ, పీజీ పూర్తయిన విద్యార్థులు ఎస్కే యూని వర్సిటీ పరిధిలో ఒక సబ్జెక్టు రెండు సబ్జెక్టులు ఉత్తీర్ణత కాక అనేక మంది విద్యను మధ్యలోనే ఆపివేసే పద్ధతి ఏర్పడింది. అనేక మంది పీజీ పిహెచ్‌డి వంటి కోర్సులు కలగానే మిగిలిపోయాయి. ఎందుకంటే ఏదో సమ స్య పరీక్షకు హాజరు కాక, పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థులు అనేక మంది మానసికంగా ఇబ్బందికి గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిగ్రీ పూర్తయిన తర్వాత 3 సంవత్సరాల లోపు పరీక్షలు రాసి సబ్జెక్టులని పూర్తి చేయాలి. 3 సంవత్సరాలలోపు పూర్తి కాకపోతే డిగ్రీ మరి మొదటి నుంచి చదవాల్సిన పరిస్థితి ఉంది. అదే విధంగా పిజి కూడా 2+2 సబజెక్టులన్నీ పూర్తి చేసుకోవాలి, తద్వారా విద్యార్థుల కోర్సు పూర్తికాక అనేక మంది విద్యా ర్థులు డిగ్రీ, పీజీ కోర్సులు మధ్యలోనే చదువు ఆపివేయాల్సిన పరిస్థితి ఉం ది. విద్యార్థులు శ్రేయస్సు కొరకు విద్యార్థుల జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని చివరి అవకాశంగా జంబో పద్ధతిలో నోటిఫికేషన్ విడుదల చేసి డిగ్రీ, పీజీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమైక్యంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పరీక్షలు నిర్వహించడం వలన యూనివర్సిటీ అనుబంధంగా అనేక మంది డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తయిన ఘనత కూడా యూనివర్సిటీకి దక్కుతుంది. తద్వారా పాలక వర్గం డిగ్రీ పీజీ విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నాం. రజిని నటరాజ్ మనోహర్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

సీఎంగారూ.. బాబు జగ్జీవన్‌రామ్, క్రైస్తవులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటే ప్రభుత్వానికి గౌరవం లేదా - షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

సీఎంగారూ బాబు జగ్జీవన్ రాం, క్రైస్తవులు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ముస్లింలు అంటే ప్రభుత్వానికి గౌరవం లేదా అని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీ మెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ గైబువల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాలు నిర్వహిస్తున్న 3349 పాఠశాలలకు పరీక్షల తేదీలలో సెలవులను ప్రకటిస్తూ సెలవు దినాలకు బదులుగా ఈ నెల 30 వ తేది లోపు గల సెలవు దినాలలో ఆరు రోజుల పాఠశాల పని చేయాలని, ఈ నెల 1వ తేదిన పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 30వ తేది లోపల గల సెలవులలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి 5వ తేదిన, క్రైస్తవులు అత్యంత పవిత్రంగా సంవత్సరానికి ఒకసారి జరుపుకునే గుడ్ ఫ్రైడే 7వ తేదీన, దేశమంతా అన్ని మతాలు, కులాల వారు పండుగ లాగా జరుపుకునే భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి 14న, నెల రోజులపాటు ఉపవాసం నుంచి అత్యంత పవిత్రంగా ముస్లింలు నిర్వహించు కునే రంజాన్ పండుగ ఈ నెల 22వ తేది కలదని 9, 16, 23, 30వ తేదీలలో ఆదివారాలు వస్తాయని మరి ప్రభుత్వం ఇంత అనాలోచితంగా, నిర్లక్ష్యంగా ఉత్తర్వులు ఇవ్వడమంటే బాబు జగ్జీవన్ రాం, క్రైస్తవులు, డా.బిఆర్.అంబేద్కర్, ముస్లింలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవం లేదా ఉపాధ్యాయులంటే కోపమా, పండుగ దినాలలో విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తారు అని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన పత్రికా ముఖంగా ప్రశ్నించారు.

అమెరికా నాసా వారి-ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అమెరికా నారా వారి ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్-2023లో శ్రీ చైతన్య వరుసగా 10వ సంవతసర్ర వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 30కిపైగా దేశాలు పాల్గొనగా అందులో భారతదేశాన్ని నెంబర్ వన్ స్తానంలో శ్రీ చైతన్య విద్యార్థులు నిలబెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక అయిన 138 ప్రాజెక్టులలో 89 ప్రాజెక్టులు భారతదేశం నుంచి ఎంపిక అవగా అందులో 54 ప్రాజెక్టులు ఒక్క శ్రీ చైతన్య నుండే ఎంపిక అయ్యాయి. అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 18 ప్రాజెక్టులు ఎంపిక అవగా మన అనంతపురం జోన్ నుంచి గుంతకల్లు బ్రాంచ్‌కి చెందిన ఒక ప్రాజెక్టు ఎంపిక అయినదని ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్ డే స్కాలర్‌షిప్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్ర మంలో తల్లిదండ్రులు పిల్లతో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటిష్టమైన ప్రణాళిక, అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు కష్టపడి ప్రాజెక్టులు సిద్ధం చేసి నాసా వారికి పంపడం అక్కడ మిగిలిన అన్ని ప్రాజెక్టులతో పోటీ పడే ఆఖరికి విజయ దుందుబి మోగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, వీరేష్‌బాబు, రాజేష్‌బాబు, నారాయణస్వామి, కోఆర్డినేటర్స్ రామ కృష్ణ నాయుడు, తిరుమలేష్, శ్రీనివాస్, డడీన్ జాన్ విన్సెంట్, నాసా ఇన్‌చార్జ్ మస్తాన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

ఓపెన్ పరీక్షల పేరుతో కోఆర్డినేటర్లు నిర్వాహకుల దోపిడి
- డబ్బులిస్తే ఓపెన్ పాస్ - విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఓపెన్ ఇంటర్ 10వ తరగతి పరీక్షల్లో మాస్ కాపియింగ్‌కు పాల్పడుతున్న సెంటర్లపై విద్యార్థుల నుంచి లక్ష రూపాయలు వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ఐ, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య, డివైఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఈఓ కార్యాలయం ఎదుట ఆయా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లా డుతూ.. ఓపెన్ ఇటర్ 10వ తరగతి పరీక్షల్లో విచ్చలవిడిగా మాస్ కాపికి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారని మండి పడ్డారు. కావున ఇటువంటి చర్యలకు పల్పడుతున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు నిబంధనలకు అనుగుణంగా పరీ క్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నాయ కులు ఆనంద్, ఎస్ఎఫ్ఐ నా యకులు వినోద్, చంద్ర, సురేంద్ర, కిరణ్, బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య నాయకులు గురు, అభి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న విద్యా సంఘాల నాయకులు

రెండవ రోజు దద్దరిల్లిన ఢిల్లీ ధర్నా చౌక్
- బిసిలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

అనంతపురం టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

బిసిలకు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తల పెట్టిన ధర్నాతో రెండవ రోజు ఢిల్లీ ధర్నా చౌక్ దద్దరిల్లింది. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనంత జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బిసి నాయకులు తరలి వెళ్లారు. బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంట్‌లో పెట్టి బిసి కుల గనన జరిపి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. బిసిలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని రాము హెచ్చరించారు. ధర్నా కంటే ముం దుగా పార్లమెంట్ వైపు ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంలో బ్యారికేడ్లను తోసుకుని వెళ్తుండగా పోలీసులు బిసి సంఘం నాయకుల మధ్య తోపులాట జరిగింది. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ భూపేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

.డిప్యూటేషన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి అసెస్‌మెంట్ సెల్‌లో ఈ క్రింద పోస్టులు ఖాళీగా కలవు. కమిషనర్ ఉత్తర్వుల మేరకు మీ జిల్లాల పరిధిలో సదరు పోస్టులలో డిప్యూటేషన్ మీద పని చేయుటకు ఆసక్తి ఉన్న, సూచించిన అర్హత ఉన్న ఉపాధ్యాయులను గురువారం సాయంత్రం లోగా మెయిల్ అడ్రస్‌కు మెయిల్ చేయవలసిందిగా కోరారు. అసెస్‌మెంట్ ఎక్స్‌పర్ట్ ఇంగ్లీష్ (3-8) స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, అసెస్‌మెంట్ ఎక్స్‌పర్ట్ సోషియల్ స్టడీస్ (6-8) స్కూల్ అసిస్టెంట్ సోషియల్, అసెస్‌మెంట్ ఎక్స్‌పర్ట్ ఇవిఎస్/సైన్స్ (3-8) (స్కూల్ అసిస్టెంట్ బిఎస్/పిఎస్), అసెస్‌మెంట్ ఎక్స్‌పర్ట్ మ్యాథమేటిక్స్ (9-10), స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్.

విద్యాభివృద్ధికి పాటుపడుతాం
- ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత

పామిడి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి పాటుపడుతామని ఏడిసిసి బ్యాంకు చైర్ఎర్సన్ లిఖిత పేర్కొన్నారు. నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ మానుకింద రామాంజ నేయులు మనువడు శివ పుట్టినరోజును పురస్కరించుకుని బెస్తవీధిలోని అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారులు మద్య కేక్ కటౌచేసి సంబ రాలను జరుపుతూ వారందరికీ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ విద్యతోనే దేశాభి వృద్ధి సాధ్యం అన్నారు. అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తున్న ప్రభుత్వం వాటి ద్వార చిన్నారుల భవితకు బాటలు వేస్తుందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు విద్యనందిస్తూనే వారి ఎదుగుదలకు పోషకాహారాలను అందిస్తోందని ఈక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు చిన్నారుల భావిబారత పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి భవి ష్యత్తుకు మార్గ నిర్దేశకులు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో నగరప ంచాయతీ మాజీ కౌన్సిలర్ మానుకింద రామాంజ నేయులు వారి కుటుంబ సభ్యులు అంజి, బాబు, ఉమా, అంగన్‌వాడి కార్యకర్త యశోద, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులను అందజేస్తున్న లిఖిత.

నెల్లూరు ట్రాన్స్ జెండర్ హాసిని నుంచి ప్రాణహాని ఉంది
- ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ, వినతి అందజేత

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

నెల్లూరుకు చెందిన హాసిని అనే ట్రాన్స్ జెండర్ నుంచి తమకు ప్రాణహాని ఉందని, రౌడీలతో కొట్టిస్తోందని, తాము స్వాతంత్ర ంగా బతకనీయండం టూ .. అనంతపురం ట్రాన్స్ జెండర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవా రం నగరంలోని పాతవూరు నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఆందోళన చేపట్టారు. అనంతరం ఎస్పీ కార్యాలయ అధికారులకు వినతి పత్ర ం అందజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లు ఆనిస్, చిట్టి, శర్మ, అంజ లి మాట్లాడుతూ.. రాయలసీమ వ్యాప్తంగా ట్రాన్స్ జెండర్లు నెల్లూరు ట్రాన్స్ జెండర్ హాసిని ఆధీనంలో ఉండేవారని, తాము 30 మంది కూడా పదేళ్లపా టు అక్కడే ఉన్నామన్నారు. ఆమె చేసే ప్రతి కార్యక్రమానికి తమ నుంచి రూ.లక్షల్లో డబ్బులతోపాటు బంగారు వసూలు చేసిందని, ఇవ్వకపోతే హాసిని వద్ద ఉన్న రౌడీలతో కొట్టించేదని వాపోయారు. అంతేకాకుండా తిరుపతి అడ్డాగా చేసుకుని ట్రాన్స్ జెండర్లతో గంజాయి, ఎర్రచందనం రవాణా చేయిం చేదన్నారు. ట్రాన్స్ జెండర్లను ఎవరూ పట్టుకోరనే ఉద్దేశ్యంతో ఇలాంటి పనులు చేయించేదని ఆరోపించారు. అంతేకాకుండా దొంగ నోట్ల చెలామణి కూడా చేయించిందని చెప్పారు. గంజాయి, ఎర్రచందనం స్మగర్లతో సంబం ధాలున్నాయన్నారు. ఇటీవల నెల్లూరులో రూ.10 కోట్లు ఖర్చు చేసి ఇంటిని నిర్మించిందని, ఈ ఇంటి నిర్మాణానికి సైతం ప్రతి ఒక్క ట్రాన్స్ జెండర్ డబ్బులు ఇచ్చారన్నారు. మా సొమ్ముతో విలాసవంతమైన జీవితం గడుపు తోందన్నారు. నెల్లూరు హాసిని చేస్తు న్న అరాచకాలను తట్టుకోలేక, డబ్బులు ఇవ్వలేక తామంటా బయ టకు వచ్చి స్వాతంత్రంగా బతుకు తుంటే.. ఎలాగైనా తమను చంపా లని చూస్తోందని ఆరోపించారు. తామంతా అప్పులు చేసి డబ్బులు ఇచ్చామని, అందుకు సంబంధించిన ప త్రాలు కూడా ఉన్నాయ న్నారు. అంతే కాకుండా నెల్లూరు హాసినిపై ఎన్నో కేసులు ఉన్నాయన్నారు. మావైపు న్యా యం ఉంది కాబట్టే పోలీసులు ఈ విషయంలో జోక్యం చేసుకో లేదన్నారు. నెల్లూరు ట్రాన్స్ జెండర్ హాసిని అనంతపురం కలెక్టర్ ఆఫీస్‌కు వచ్చి ఆందో ళన చేయాల్సిన అవసరం ఏముందన్నారు. ఇప్పటికైనా పోలీసులు నెల్లూరు హాసినిపై చర్యలు తీసుకుని తమను కాపాడాలని కోరారు. అంతేకా కుండా ఇన్‌కంట్యాక్స్, విజిలెన్స్ అధికారులు నెల్లూరు ట్రాన్స్ జెండర్ హాసిని ఇం టిపై దాడులు చేస్తే అవినీతి బయటపడు తుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో అనంతపురం ట్రాన్స్ జెండర్లు కాశీ, అనూష, ఉష, ప్ని, మోతి, అఖిల, హంస, శివాణి, హారిని, సాయి, నిహారిక తదతరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ట్రాన్స్ జెండర్స్

ఘనంగా చౌడేశ్వరీ అమ్మవారి జాతర

పామిడి, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

మండల పరిదిలోని ఎద్దులపల్లి గ్రామంలో చౌడేశ్వరీ అమ్మవారి జాతరను మంగళవారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షులు మంజూనాథ్‌రెడ్డి, పామిడి జడ్పీటీసీ సభ్యురాలి భర్త, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావ నూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి చౌడేశ్వరీ అమ్మవారి దేవాలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టగా వారందరినీ గ్రామస్థులు సన్మానించారు. అనంతరం చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతులను ఊరేగించారు. జాతరను పురష్కరించుకుని పెద్దఎత్తున భక్తులు తరలిరావటంతో దేవాలయం కిటకిటలాడగా వారంతా చౌడేశ్వరీ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, సోరకాయలపేట సర్పంచు నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ రూరల్ సచివాయల కన్వీనర్ ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు జోజోడే కుమార్, హరినాథ్‌రెడ్డి, వీరాంజనేయులు, ఆనంద్‌రెడ్డి, సురేష్, బద్రీనాయక్, గోపాల్‌నాయక్, రామ చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

.చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతులను ఊరేగిస్తున్న దృశ్యం.

యువగళం పాదయాత్ర ను విజయవంతం చేయండి..శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాయాత్రను విజయవంతంచేయాలని శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ని శ్రీ సీతారాముల వాల్మీకి కళ్యాణ మండపంలో మండల టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శింగనమల నియోజకవర్గం లోని గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలోకి ఈ నెల 6వతేది మధ్యాహ్నం 3 గంటలకు ప్రవేశిస్తారు.అక్కడ నుండి మర్తాడు, గార్లదిన్నె, శింగనమల మీదుగా పాదయాత్ర కొనసాగుతుంది. బుక్కరాయసముద్రం మండలంతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలనుండి అత్యధికంగ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,టిడిపి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున కోటంక గ్రామానికి చేరుకొని నారాలోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతు శింగనమల నియోజకవర్గంలో జరుగు పాదయాత్రకు సంఘీబావంగ వెంట నడవాలన్నారు. ప్రత్యేకంగ నియోజకవర్గంలో సమస్యలను ఆయన దృష్టికి తీసుక పోదామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, దందువారిపల్లి ఆది,రవీంద్ర,మాజి ఎంపిపిలు కదిరెప్ప,ఎస్‌కె వెంకటేష్, ఓబులపతి, జొన్నరామయ్య,రాము,రమేష్, మాజి డీలరు జింకా శివ, రామచంద్ర,బంగిరాము,సర్పంచు వసంత,రేకులకుంట ఆదిశేషయ్య, పెద్దప్ప, బాబాఫకృద్దీన్, నాగశేషుతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న బండారుశ్రావణిశ్రీ

జిల్లా ప్రజలకు బాగా ఉపయోగపడిన డయల్ 100
- జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జిల్లా నుంచి డయల్-100కు మార్చి నెలలో 1,720 ఫోన్ కాల్స్ రావడంతో 48 కేసుల నమోదు చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప మంగళవారం ఒక ప్రనకటనలో తెలిపారు. డయల్-100కు వచ్చిన అన్ని కాల్స్‌కు పోలీసుల తక్షణ స్పందన వచ్చిందన్నారు. జిల్లాలో వేర్వేరు సందర్భాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లోని ముగ్గురు రోడ్డు ప్రమాద క్షతగాత్రుల ప్రాణాలను పోలీసులు కాపాడారు. జిల్లాలో వివిధ కారణాలతో ఆత్మహత్య యత్నాలకు వేర్వేరుగా పాల్పడిన 13 మంది ప్రాణాలు పోలీసులు కాపాడారు. 2 వేర్వేరు కీలక కిడ్నాప్ ఘటనలను గంటల వ్యవధిలో ఛేదించి కిడ్నాపర్లపై కేసుల నమోదుచ, తదితర చర్యలు తీసుకున్నారు. తప్పిపోయిన ముగ్గురిని ఆచూకీ తెలుసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. జిల్లాలో ఒక బాల్య వివాహం నిలుపుదల చేశారు. బాడీలీ అఫెన్స్ కట్టడి, ఈవ్ టీజర్లకు కౌన్సెలింగ్ చేసి పలు కేసుల నమోదు చేశారు. పేకాట, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ తరలింపు, అక్రమ మద్యం, ఇసుకపై పోలీసులు పలు చోట్ల చర్యలు తీసుకున్నారని తెలిపారు.

పరీక్షలు లేని రోజు ఒంటిపూట బడి నిర్వహించండి
- అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట బడి మాత్రమే నిర్వహించాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం మంగళవారంలో ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. 10వ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రైవేట్ స్కూల్ పరీక్షలు జరిగే రోజు పాఠశాలలకు సెలవు ప్రకటించాలని, పరీక్షలు లేని రోజు మాత్రమే ఒంటిపూట బడి (ఉదయం 7:30 గంటలకు నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు వకు) నిర్వహించాలన్నారు. ఒంటిపూట బడి పని వేళలు తప్పకుండా పాటించాలని, లేకపోతే పాఠశాల గుర్తింపుని రద్దు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఫ్యాన్లు, లైట్లు పని చేసే విధ:గా చూడాలని, మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర సౌకర్యాలను విధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జి.కొత్తపల్లిలో ఘనగా బోనాలు పండుగ

రాప్తాడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రజలు రైతులు చల్లగా ఉండాలని, పంటలు బాగా పండాలని, ప్రతి సంవత్సరం వనభోజనాలు, భోజనాలు పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని గ్రామ సర్పంచు పి.చంద్రకళ చిన్న కృష్ణా పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామంలో శ్రీరామన వమిని పురస్కరించుకుని వనభోజనాలు, బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచు పుల్లలరేవు చంద్రకళ చిన్న కృష్ణారెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఉల్లికంటే బాలకృష్ణారెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలో వెలసిన శ్రీపెద్దమ్మ తల్లికి, శ్రీపోతులయ్యకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు బెల్లం బియ్యం కలిపి కొత్తపాత్రలో వండిన బోనంను ప్రతి కుటుంబం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి రెండు దేవాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసిన దేవుళ్లకు నైవేద్యంగా సమర్పించారు. పూల హారాలతో టెంకాయ కొట్టి తమ గ్రామాన్ని మత కుటుంబాన్ని పంట పొలాలను చల్లగా కాపడాలని దేవుళ్లకు వేడుకున్నారు. అనంతరం బోనాన్ని బక్తులకు, ప్రజలకు పంపిణీ చేశారు. తమ కోరికలు నెరవేరిన కుటుంబాలు భక్తా దులు స్వామి వారికి కానుకలు సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం కోళ్లు, గొర్రెలు మేకలను బలిదానం చేశారు. బంధువులు స్నేహి తులతో గ్రామం మొత్తం కలకలలాడుతూ పండుగ సంబరాలు జరుపుకున్నారు.

భోనాలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడింది భారతదేశమే

శింగనమల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

కరోనా కష్ట కాలంలో భారతదేశం రూపొందించిన కరోనా వ్యాక్సినే మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని కాపా డింది ని బి జెపి రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో భారతీయ జనతాపార్టీ శింగనమల అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్‌బూత్, స్వశక్తి, కరణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో 52 దేశాలకు కరోనా వ్యాక్సిన్‌ను ఉచితంగా పంపిణీ చేయడం, భారతదేశ కీర్తిని ప్రపంచ వ్యాప్త ంగా సుస్థిరంగా నిలబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్‌రెడ్డి, సభ్యులు రాజేష్, నియోజకవర్గ కన్వీనర్ రవిరాజ్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సాకే శివశంకర్, డాక్టర్ సెల్ శ్రీధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

పాదయాత్ర ఏర్పాట్లను సమీక్షించిన అమర్‌నాథ్‌రెడ్డి

టీడీపీ నాయకులతో సమావేశమైన అమర్‌నాథ్‌రెడ్డి

సభ స్థలి ఏర్పాట్లపై చర్చిస్తున్న టీడీపీ నేతలు

శింగ

మహిళాభివృద్ధే వైకాపా ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

చెక్కును అందజేస్తున్న దృశ్యం

సభకు హాజరైన మహిళలు

గుడిబండ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత వారో త్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు గర్వపడేలా జగన్ సుపరిపాలన అంది స్తుంటే ప్రతిపక్షం వారు ఓర్చు కోలేక బురద జల్లే కార్యక్రమం కొనసాగి స్తున్నారని విమర్శించారు. 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మీ ఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని వైఎస్ఆర్‌సిపి ప్రతి కార్యకర్త, అభిమానులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలానికి మంజూరైన 6,21,45000 రూపాయల చెక్కును పంపిణీ చేశారు. తదనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమ లోరాష్ట్ర కుంచిటి వక్కలిగ చైర్మన్ నళినీ రంగేగౌడ్, జడ్పిటిసి బూతరాజు, ఎంపిపి రాధమ్మ, సింగిల్ విండో అధ్యక్షులుచంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ శివకుమార్, సర్పంచు ఎంజారేగౌడ్, రంగస్వామి, సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, బిసి సెల్ అధ్యక్షుడు పాండు, ఎంఎండిఓ రామారావు, ఏపిఎం ముత్యాలప్ప, ఎఫ్పీఓ సిసి దేవరాజు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి
- పరిశ్రమల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పరిశ్రమలోని పరిసరాలను పరిశీలిస్తున్న దృశ్యం

పెనుకొండ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పరిశ్రమలల్లో ప్రమాదాల నివారణకు భద్రత ప్రమాణాలు చేపట్టాలని పరిశ్రమల పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించా లని, తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశిచారు. మంగళ వారం పెనుకొండ మండలం ఎర్రమంచి వద్ద నున్న గ్లోవియస్ ఇండియాప్రైవేట్ లిమిటెడ్, మోబిస్ ఇండియా మోడెల్ ప్రైవేట్ లిమిటెడ్, అమ్మవారిపల్లి వద్దనున్న హుండాయ్ మెటీరియల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సుంగ్ హూ హైటెక్ ఏపి ప్రైవేట్ లిమిటెడ్, నేషనల్ ఆటో ప్లాస్ట్, కెఎస్‌హెచ్ ఆటోమేటిక్ ప్రైవేట లిమి టెడ్, హుండాయ్ స్టీల్ అనంతపూర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలను జిల్లా కలెక్టర్ ఆకస్మికం తనిఖీ చేశారు. ఆయా పరిశ్రమలను పరిశీలించి భద్ర తపై పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. కంపెనీల్లోని ఆయా విభాగాల్లో మిషన్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా పరి శ్ర మల హెచ్ఆర్.మేనేజర్‌లు అన్ని వివరా లను కూలంకుషంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా పరిశ్రమల్లో ఎక్కడ ఎలాంటి చిన్నపాటి ప్రమాదం కూడా చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవా లన్నారు. ప్రమాదాల నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేయాలన్నారు. ఆయా పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్ర మల శాఖజనరల్ మేనేజర్ ఛాంద్‌బాషా, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, లేబర్ డిప్యూటీ కమిషనర్ రఘురాములు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శంకర్రావు, పరిశ్రమల శాఖ డిడి మహబూబ్ బాషా, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రాల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవు
- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి - ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి వెళ్లి రేషన్ సరుకులు సరఫరా చేయాలి - ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

కోడిగుడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

అంగన్‌వాడి కేంద్రంలో రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఫుడ్ కమీషన్ చైర్మన్

గోరంట్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని మల్లా పల్లి అంగన్‌వాడి కేంద్రం, మందలపల్లి పంచాయతీ ఖాజాపురం వద్ద కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మందలపల్లి-1లోని ప్రభుత్వ చౌకధాన్యపు డిపోను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా, భోజనం రుచికరంగా వుందా, సమయానికి భోజనాలు అందిస్తున్నారా, కోడిగుడ్లు, చిక్కి, అరటిపండ్లు బాగున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కస్తూరిబాగాంధీ పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థుల భోజనం కోసం నాణ్యమైన సరుకులు ఉపయోగించాలని తెలి పారు. అదేవిధంగా మందలపల్లి-1 చౌకధాన్యపు షాపులోకి వెళ్లి వంట సరు కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలం దరికి నాణ్యమైన భోజనం అందించాలని, ఎటువంటి అవకతవకలు లేకుండా సరైన వేళకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఎలాంటి రాజీలేకుండా నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఆహార భద్రతకు పెద్దపీట వేసిందని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలన్నారు. అక్రమాలు జరిగితే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడే ప్రసక్తిలేదన్నారు. మందలపల్లి- 1లోని ప్రభుత్వ చౌకధాన్యపు డిపోను ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ పరిశీలిస్తున్న సమయంలో ఎండియు వాహనాల ద్వారా సరిగా పంపిణీ జరగడంలేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై కమీషన్ చైర్మన్ స్పందిస్తూ ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి వెళ్లి బియ్యం, కంది పప్పు, చక్కెర, ఇతర రేషన్ సరుకులు సర ఫరా చేయాలని బియ్యం సరఫ రా చేయకుంటే ఎవరిని ఉపేక్షి ంచే పరిస్థితి లేదని రెండు నెలల తరువాత రేషన్ షాపుల్లో గోధుమపిండి ఇవ్వనున్నట్లు, ప్రభుత్వం ఇస్తున్న సరుకులను సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు ఫుడ్ కమీషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీకుమారి, ఎంఇఒ గోపాల్‌నాయక్, తహశీల్దార్ రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కి ఘన స్వాగతం

ఘన స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రభాకర్ చౌదరి

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి యువనేత నారా లోకేస్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం అనంతపురం పార్లమెంట్‌లోకి ప్రవేశించిన సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించేందుకు అధికారులు జాగ్రత్తగా పని చేయాలి
- ఎపి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్

మాట్లాడుతున్న ఎపి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్

చౌకధాన్యపు డిపో సరుకులను పరిశీలిస్తున్న దృశ్యం

హాజరైన అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 04, ప్రభాత వార్త ప్రతినిధి:

నాణ్యమైన భోజనం అందిం చడంలో నెలకొన్న చిన్నచిన్న సమస్యలను సవరించుకొని నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013 అమలులో అధికారులు జాగ్రత్తగా పని చేయాలని ఎపి ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాప్ అధికారులకు సూచించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013 అమలుపై జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఫుడ్ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్‌సురేష్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఐసిడిఎస్, సివిల్ సప్లై, ఆరోగ్య, విద్య, తదితర సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు మునుపు పుట్పటర్తిలోని ఎనుముపల్లి బిసి హాస్టల్, చిత్రావతి రోడ్డులోని ప్రభుత్వ చౌకధాన్యపు డిపోను, అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఏపి ఫుడ్ కమీషన్ ఛైర్మన్ పరిశీలించారు. అనం తరం ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాప్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమను నియమించి కఠినంగా పని చేయాలని ఆదేశించారన్నారు. నేషనల్ ఫెడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013కు లోబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ కార్యక్రమాల్లో ఉచిత ఆహారాలకు సంబంధించి ఏపి ఫుడ్ కమీషన్ అజమాయిషి ఉంటుందన్నారు. రేషన్ షాపుల వద్ద కేంద్రానికి సంబంధించి ప్రధానమంత్రి, రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ఉండేలా చూడాలని డిఎస్ఓను ఆదేశించారు. ఎండిఎస్ పాయింట్‌కు వెళ్లి బియ్యం తక్కువ రాకుండా చూడాలని, ఎండిఎస్ పాయింట్లకు డీలర్లు నెలకొన్న గ్యాప్‌ను రాకుండా చూడాలన్నారు. పిఎం మాతృపథకం క్రింద గర్భిణీలకు ప్రసవా నంతరం రూ.5 వేలు అందించడం జరుగుతుందని, అర్హతకలిగిన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు, చిక్కీలు, అటుకులు, బెల్లం, చాలా జాగ్రత్తగా పంపిణీ చేయాల న్నారు. మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై జిల్లా నుండి 35 గన్‌వాడీల్లో విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యం ఇస్తున్నామని, దీని ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతు ందన్నారు. ఈ విషయంపై అపోహలకు పోకుండా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సోషల్ వేల్ఫేర్ హాస్టళ్ళను ఆ శాఖ డిడి తరచుగా తనిఖీలు చేయాలని, విద్యార్థులకు ఏం భోజనం పెడుతున్నారనేది పరిశీలించాల న్నారు. హాస్టల్ విద్యార్థులకు ఒక రోజు మెస్ చార్జీల క్రింద రూ.46.67లు ఇవ్వడం జరుగుతోందని, త్వరలో దీనిని రూ.52.67 పైలకు పెంచను న్నటులన తెలియజేశారు. జగనన్న గోరుముద్ద క్రింద రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ప్రబుత్వం భాగస్వామ్యమైన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌ని ఎపి ఫుడ్ కమీషన్ ఛైర్మన్ అభినందించారు. రేషన్ బియ్యం సరఫరాలో అవకతవకలు, నాణ్యతా ప్రమాణాలు, పాటించకపోయినా, జగనన్న గోరు ము ద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, ప్రభుత్వం ద్వారా నాణ్యమైన ఆహార పదార్థాలు అందకపోతే కమీషన్‌కు 94901551117 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, కొత్త జిల్లా ఏర్పడిన ఒక యేడాది అయ్యిందని, ఒక్కడ అధికారులంతా బాగా పని చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందకు తీసుకె ళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆరోగ్యం, విద్య, సివిల్ సప్లై, ఐసిడిఎస్ తదితర శాఖల పరిధిలో అధికారులంతాకొంచెం శ్రద్ధ పెట్టి పని చేయాలని, ఆయా శాఖల పరిధిలో వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలో జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించాలని, హాస్టళ్ళు, పాఠశాలల్లో మెనూని ప్రదర్శించేలా చూడాలని, నాణ్యమైన భోజనం అందించేందుకు అధికారుల మానిటరింగ్ తప్పనిసరి అని, ఎలాంటి ఫిర్యాదుల ఫిర్యాదు లు వాట్సప్ ద్వారా తమకు అందాయలని, వాటిలో 5, 6 తప్ప మిగిలినవన్నీ నకిలీ ఫిర్యాదులన్నారు. అం

మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేసి చూపించేదే మన ప్రభుత్వం
- కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అందించాం - మహిళల శ్రేయస్సే జగనన్న ధ్యేయం - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

వైఎస్ఆర్ ఆసరా చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పుట్లూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

తమది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చెప్పింది చెప్పినట్లు తూచా తప్పకుండా చేసే మన ప్రభుత్వమని కరోనా కష్టకాలంలో కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన జగనన్నకే సాధ్యమని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా వుండి రాష్ట్రా నికి, రాష్ట్ర ప్రజలకు ఏమి చేశారని, ఎన్నికల్లో కల్లిబొల్లి మాటలు గుప్పించి అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారన్నారు. అందుకు 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కరువుకు కేరాఫ్ చంద్రబాబునాయుడు అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుండి రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి తాగు, సాగునీటికి ఎలాంటి కొరత లేకుండా రాష్ట్ర ప్రజలు సంతోషంగా వున్నారన్నారు. గతంలో మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న బ్యాంకు రుణాలు ఎవరూ చెల్లించవద్దని తాము అధికారంలోకి రాగానే వాటన్నటిని మాఫీ చేయడమే కాకుండా వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు కూడా మాఫీ చేసి వారిని ఆదుకుంటామని మాయమాటలు చెప్పి వాటిని అమలు చేయకపోగా వారిని తీవ్రసంక్షోభంలో పడేలా చేశారన్నారు. కానీ జగనన్న ప్రభుత్వం అలా కాదని ఇచ్చిన హామీలను బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి నవరత్నాల పథకాలను క్యాలెండర్ రూపంలో అమలు చేస్తున్నారన్నారు. దేవంలో ఎక్కడాలేని విధంగా సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి వారి వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అయ్యేలా చేసిన ఘనత మన ప్రభుత్వానిదేనన్నారు. అంతేకాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ద్వారా ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ది చేకూరిందన్న విషయాన్ని తెలియచేసి వారిని ఉత్తేజ పరుస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేసిందా అని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మండలంలో 588 స్వయం సహాయక సంఘాల్లోని 6039 మంది సభ్యులకు 4.50 కోట్ల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే వారికి అందచేశారు. మన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మహిళ అభ్యున్నతే ధ్యేయంగా భావించిన జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎంపిపి రాఘవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ఎంపిడిఓ యోగానందరెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్, ఏసి రాజ్యలక్ష్మి, ఎపిఎం వెంకటరామిరెడ్డి, నాయకులు మూలి వెంకట రామిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, యానిమేటర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలను సందర్శించిన టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

స్వామివారిని దర్శించుకుంటున్న టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామం శివారులలో ఎన్‌హెచ్ 44 హైవే సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కాశిరెడ్డి నాయన, పురందేశ్వరి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను మంగళవారం గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సందర్శించారు. జీవానందరెడ్డి ప్రత్యేకంగా స్వాముల విగ్రహానికి టెంకాయలు కొట్టి జీవానందరెడ్డి తల్లి పెరుమాళ్ల నిర్మలమ్మ, జీవనాందరెడ్డి పెద్దకుమారుడు మహానందరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఎగువపల్లి సమీపంలో హైవేకి ఆనుకుని మూడు ఆలయాలు నూతనంగా నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని గ్రామ పెద్దల సహకారంతో వెంకట శివారెడ్డి సొంతంగా ఏర్పాటు చేయడం, పూజారి లక్ష్మిదేవ ఇస్వామివారికి పూజలు చేయడం నిత్య అన్న దాన కార్యక్రమంలో భాగంగా వచ్చిన వారికి అన్నసేవా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజులు రారాజులు వారి రాజ్యాలు రాజభవనాలు అన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. నేటికీ గుర్తుగా మిగిలినవి వారు నిర్మి ంచిన దేవాలయాలు మాత్రమే నన్నారు. ఆలయాల అభివృద్ధికి నూతన ఆలయాల నిర్మాణానికి పిజెఆర్ ట్రస్టు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఒకే చోట మూడు ఆలయాలు నిర్మించడం ఎంత కష్టమైన ప్పటికీ ఆలయ నిర్మాణం ఽసం వెంకట శివారెడ్డిచాలా కృషి చేస్తున్నారన్నారు. పిజెఆర్ ట్రస్టు తరుపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల నిర్మలమ్మ, పెరుమాళ్ల మహానందరెడ్డి, వెంకట శివారెడ్డి, పూజారి లక్ష్మిదేవి, రమేష్, అశోక్, నరేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి
-విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న దృశ్యం

పంపనూరు గ్రామ సచివాలయంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

ఆత్మకూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అధికారులు తమ విధుల పట్ల నిర్లక్షవైఖరి ప్రదర్శిసే కఠిన చర్యలు తప్ప వని అధికారును కలెక్టర్ హెచ్చరించారు.మంగళవారం మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ నాగ లక్ష్మి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మాట్లాడుతూ పనులకు సంబంధించిన బిల్లులు సక్రమంగా అందుతున్నాయా లేదాని కూలీలతో అడిగి తెలుసుకున్నారు. పనులు కష్టాంగా మారాయని,కూలీ డబ్బులు సరిపోవడం లేదని,గడ్డపార కూలీ డబ్బులు అందడం లేదని కూలీలు కలెక్టర్ వద్ద తమ ఆవేదనను వ్యక్తంచేశారు.కూలీలకు బిల్లలు త్వరగా పడేలా చర్యలు తీసుకుంటాయని హామీ ఇచ్చారు.కూలీల శాతం పెంచాలని ఏపిఓకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి పంపనూరు గ్రామ సచివాలయంను తనిఖీ చేశారు.సచివాలయం సిబ్బంది ముగ్గురు విధులకు హాజరుకాకపోవడంతో మండల స్థాయి సంబంధిత ఉన్నతాధికారులను విధులపై నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకోవాలని,వారికి మెమోలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గ్రామ సర్పంచ్ ఎర్రిస్వామి గ్రామంలో ఎక్కువ రద్దీగా ఉంటుందని, ప్రధాన రహ దారిపై స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగు తున్నాయని, గ్రామంలో స్పీడ్‌బ్రెకర్లు అవసరమని కలెక్టర్‌ను కోరు గా,వెంటనే ఆర్ అండ్ బి అది. కారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే స్పీడ్ బ్రేకర్లు వేయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ముధు సూన్, తహశీల్దార్ వరప్రసాద్,ఎంపిడి విజయ్‌ప్రసాద్,ఈఓఆర్డీ సత్యబాబు, సర్పంచ్ ఎర్రి స్వామి, మాజీ సర్పంచ్ వన్నూ రప్ప,అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో వినతుల వెల్లువ

నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ యువనేత నారా లోకేష్ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా మంగళవారం వివిధ సామాజిక వర్గాల నాయకులు తమ సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. రజక, వాల్మీకి సామాజిక వర్గీయులు నగరంలోని జ్యోతిరావు పూలే సర్కిల్‌లో కలిసి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మండలాల వారీగా కమ్యునిటీ హాల్ ను నిర్మించాలని, నియోజకవర్గాల వారీగా కళ్యాణ మండపాలు నిర్మించాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గీయులు అంబేద్కర్ సర్కిల్‌లో నారా లోకేష్ గురించి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించి వైకాపా ప్రభుత్వం మాకు అన్యాయం చేస్తోందని, సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని తదితర డిమాండ్లతో వినతిపత్రాలు ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గీయులు పవర్ ఆఫీస్ సర్కిల్‌లో నారా లోకేష్‌ను కలిసి ముస్లిం మైనార్టీలు వివక్షకు గురి కాకుండా ప్రత్యేక అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావాలని, మైనార్టీ కార్పోరేషన్ ద్వారా యువత ఉపాదికి, 50 శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చారు. ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు బసవన్న గుడి వద్ద నారా లోకేష్‌ను కలిసి టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే శ్రీ పొట్టి శ్రీరాములు, వర్ధంతిని అధికారికంగా నిర్వ హించాలని, ఆర్యవై శ్యులకు జనాభా ప్రాతిపదికన జిల్లాకు ఒక ఎమ్మెల్యే సీ టును ఇవ్వాలని, ఆర్యవై శ్య లకు వ్యాపారాలు చేసుకు నేం దుకు కార్పోరేషన్ ద్వారా నిధు లు ఇవ్వాలని కోరారు. నారా లోకేష్ పాదయాత్ర అనంతపురం అర్బన్ ని యోజకవర్గంలో మంగళవారం పంగల్ రోడ్డు నుంచి ఆర్డిటి ఆఫీసు, కలెక్టర్ ఆఫీసు మీదుగా, పవర్ ఆఫీస్, సప్తగిరి సర్కిల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా, రామ్‌నగర్ మీదుగా పాదయాత్ర నగరంలో కొనసాగింది. పాద యాత్రలో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

నారాలోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం
- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

పాదయాత్